**Sakshi**

# ‘విద్యోన్నతి’ పరీక్షకు 8,206 మంది హాజరు

**బాలాజీచెరువు (కాకినాడ):** సివిల్స్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఎన్‌టీఆర్ విద్యోన్నతి పరీక్ష ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 21 కేంద్రాల్లో జరిగింది. ఈ పరీక్షకు 12,042 మంది దరఖాస్తు చేసుకోగా 8,206 మంది హాజరయ్యారు. కాగా ఫలితాలను సెప్టెంబర్ 5 లేదా 6 తేదీల్లో విడుదల చేస్తామని పరీక్ష కన్వీనర్ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఎస్సీల్లో 700 మంది, ఎస్టీల్లో 300 మందిని సివిల్ సర్వీసెస్ శిక్షణకు ఎంపిక చేస్తామని తెలిపారు.